# మహారాజ రహస్యం

ము. వి

ఒక రాజ్యం పాలించుతూఉన్న మహారాజుగారు ఒకసారి వేటకు అడవికి పోయినాడు. రాజులు వేటకి పోవటం ఒక ఆచారం. మహారాజుగారికి వేటాడటం ఏమాత్రం చేతకాదు. అయినా తనవద్దఉన్న సామంతులు, సేనాధిపతులూకూడా అప్పుడప్పుడు వేటాడి పులినో, సింహాన్నో చంపి గొప్పగా చెప్పుకుంటూ ఉండటం చూచి ఆయన ఉండబట్ట లేకపోయినాడు. పైగా రాజుగారు వేటకు వెళ్ళటంలేదని నలుగురికీ తెలిసిందంటే అవమానం. అందరు రాజులూ వేటాడుతుంటే, మహారాజు ఎందుకు వేటాడడనే ఆలోచనవచ్చి, తీరా కారణం పసిగట్టే కారా, తనకు, రాజ్యానికి కూడా ముప్పువస్తుంది.

ఒకనాడు మహారాజుగారు చాలా ఉత్సాహంగా ఉన్నారు. ఎవరువచ్చి ఏమివేడినా వెంటనే అనుగ్రహించటానికి సంసిద్ధంగా ఉన్నారు. అటువంటి సమయం చాలా అరుదుగా దొరుకుతుంది. పరిచారికలు, పరిచారకులు అదను పోగొట్టుకోకుండా అనేకవస్తువులు సంపాదిస్తూ ఉంటారు. ఆనాడు మహారాణిగారే ఒకకోరిక తీర్చమని మహారాజుగారిని అడిగారు. మహారాజుగారు స్వయంగా వేటాడిన దుప్పిమాంసం తినాలని మహారాణిగారికి బుద్ధిపుట్టింది. ఈ కోరిక వినేసరికి మహారాజుగారు నీళ్లు కారి పోయినారు. రాణీగారికి ఇది కొద్ది గారికెలా అవుతుంది? దుప్పి కోసపాటి కోరిక కావచ్చును గాని రాజు మని అడవికి పోతే దుప్పి ఎదురా




ఎన్నికల ఉపన్యాసం?

తుందో సింహమే ఎదురౌతుందో ఎవరు చెప్పగలరు? మహారాజుగారికి వేటంటే చాలా హడలు ఈ సంగతి మహారాజుగారికి, మరొకరిద్దరికి మాత్రమే తెలుసు అందుచేత అది మహారాజ రహస్యం ఆ రహస్యం పెదవులుదాటి బయట పడదు. పడితే తలలు కోల్పడటమే నని ఆ రహస్యం తెలిసినవారికి రహస్యంతో పాటే తెలుసు

మహారాణిగారి కోరిక వినగానే మహారాజుగారికి ముచ్చెమటలు పోసినాయి తాను వేటకు వెళ్లలేని అసమర్థుడని ఆడవారికి కూడా తెలుస్తే, ఇక పుట్టగతులు ఉంటాయా? కాని మహారాజుగారు బయటపడలేదు గంభీరంగా ఉన్నారు అప్పుడు అలా ఉండక పోతే మహారాజు ఎలాకాగలడు కనుక?

మహారాజుగారు మహామంత్రికి స్వయంగా దర్శనమిచ్చారు తమ మీదికి వచ్చిన ఈ విపత్తును వివరించి, తరణోపాయం అన్వేషించమని ఆజ్ఞాపించారు మహారాజుగారు వేటకి బయలుదేరారంటే, సపరివారంగా బయలుదేరుతారు సామంతులు, సేనాపతులు, అంగరక్షకులు, వీరులు, బోయులు, ఇంకా ఎందరెందరో వెంట ఉంటారు మహారాజగారి సాహసాన్ని, వారి నైపుణ్యాన్ని కనులారా ఒక్కసారి సందర్శించి తరించాలేగాని, ఆ తరువాత ఈ గుక్కెడు ప్రాణాలుపోయినా ఫరవా లేదని ఉవ్విళ్ళూరేవారు అనేకంగా వెంట ఉంటారు మహారాణిగారే స్వయంగా మేము బయలుదేరివస్తా మని విన్నవించారా— పరిస్థితి ఇంకా ప్రాణాంతకమైనదన్నమాటే! మహామంత్రికి ఏమీ పాలుపోలేదు ఏ పరివారమూ లేకుండా, ఏ ఆడంబరమూ లేకుండా మహారాజు వేటకు వెళ్లి రావచ్చును ఈమాత్రము ఊహ మహామంత్రికి తోచకపోలేదు వచ్చినచిక్కు ఈ ఊహ మహారాజుగారికి నచ్చక పోవటమే

కీడెంచి మేలెంచమని పెద్దల వచనం. ఆ కారణంచేత పెద్ద ప్రమాదంలేకపోయినా, ఒంటరిగా,



ఒటర్ల మందహాసం! — వడ్డాది రామారావు—విశాఖపట్నం

# ★ మహారాజరహస్యం ★

(అంటే స్వల్పపరివారంతో) వెళ్ళి రావటం మహారాజుగారికి చేయదగిన పనిగా తోచలేదు. మహామంత్రి తాము ఈ సమస్యను పరిష్కరించగలమని మనవిచేసి అభయంఇచ్చి మహారాజుగారిని అంతఃపురానికి పంపించివేశారు.

మరునాడు మహారాజుగారు సపరివారంగా వేటకు బయలుదేరారు. అదృష్టవశాత్తు మహారాణిగారు బయలుదేరలేదు. అడవికి చేరుకున్నపిదప "మహారాజుగారు బడలికతో ఉన్నారు కనుక ఒకరోజు విశ్రాంతి తీసుకుంటారు, ఆ తరువాత కాని వేటకు బయలుదేరరు"అని మహామంత్రి ప్రకటించారు. వేటంటే అమితోత్సాహంతో పరుగెత్తుకొని వచ్చిన యోధానుయోధులందరూ చాలా నిరుత్సాహపడ్డారు. వాళ్ల నిట్టూర్పు గాలులకు శిబిరాలపైని పతాకాలు రెపరెపలాడినాయి. మహారాజుగారు తమ విడిదినుండి వెలుపలికి వచ్చి, వేటకు పోదలిచినవారందరూ పోయి వేటాడవచ్చునని తాము ఆనాటికి విరమించినంత మాత్రాన వారూ మానుకోవలసిన పనిలేదని వివరించారు. ప్రతి ఒక్కరికీ పోవాలనే కోరిక లోపల ఉన్నప్పటికీ, రాజుగారిని విడిచిపోవటానికి జంకారు. ఎలాగయినా, వారిని వదిలించుకోవాలని చూస్తున్న మహారాజుగారికి గొంతున వెలక్కాయ—పచ్చిది—పడింది.

మహామంత్రి, మహారాజు కొంతసేపు మంతనాలాడినపిదప మహామంత్రి తిరిగి వారివద్దకు వచ్చి "మీరందరూ వేటకిపోవడమే మహారాజుగారి అభిలాష. ఎవరెవరు ఎన్నెన్ని మృగాలను వేటాడి, కానుకలు సమర్పించగలరో చూడాలని మహారాజుగారు కోరుతున్నారు"అని తెలియపరిచాడు. ఉత్సాహంతో కేరింతలు కొడుతూ అందరూ అడవిలోకి వెళ్ళారు.

మహామంత్రి పథకంలో సగభాగం నెరవేరింది. అంగరక్షకులు తప్ప మరి ఎవ్వరూ శిబిరాలవద్ద లేరు. శిబిరాలకు అడవికి మధ్య కొంతదూరం ఉండటంచేత వారికి వన్యమృగాల భయం లేదు. మహారాజు, మహామంత్రి ఇరువురూకలిసి వాహ్యాళికి బయలుదేరారు కొంతసేపు వినోదంగా ప్రొద్దుపోయే నిమిత్తం వెళ్లుతున్నట్లుగా అంగరక్షకులకు చెప్పారు.

మహామంత్రి తయారుచేసిన పథకంప్రకారం వారు అలా వెళ్లుతుండగా ఒక స్త్రీ ఆర్తనాదం వినిపిస్తుంది. మహారాజుగారు హుటాహుటి వెళ్ళి ఆమెను హింసిస్తున్న భయంకరమైన బెబ్బులిని చించిచెండాడి ఆమెను రక్షిస్తారు. దానితో ఆయనకు వేటపై మనసుపోయి ఆ ప్రాంతమంతటా కలయదిరిగి నానా జంతువితానాన్ని వేటాడి అలిసి గుడారానికి వస్తారు. అయితే దీనికి కావలసిన ఏర్పాట్ల కొరకు కొందరు బోయవారిని ఆ ప్రాంతంలో ఉంచినట్లుమాత్రం ఎవ్వరికీ తెలియకూడదు. ఆ బోయవారే మహారాజుగారి అవక్రపరాక్రమాన్ని అమోఘంగా వర్ణిస్తారు. మహారాజుగారు ఆ బెబ్బులిపై దూకినవిధానం చూసీ చూడటంతోనే మహామంత్రి ఆ సాహసానికి నివ్వెరపోవలసి ఉంటుంది.

వేటనుంచి తిరిగిరాగానే యోధులందరూ తెలుసుకోవలసి ఉన్న వార్త ఇది. ఇంతకుమించి విశేషాలేమీ వారికి తెలియటానికి వీలులేదు. కారణం ఆ విశేషాలన్నీ మహారాజ రహస్యానికి సంబంధించినవి కావటమే

ఈరాజూ మంత్రుల కథలో ఒక దేవతకూడా జోక్యం కలిగించుకోటంవలన ఇదంతా అనుకున్నది అనుకున్నట్లుగా ఇలాగే జరగలేదు. ఆ దేవత వనదేవత. వనదేవతకు రాజుమీద జాలివేసింది. రాజైన తరువాత వేటఅనేది సహజమైనది కదా! పాపం వేటాడలేనిరాజు అని తెలిస్తే లోకువైపోతాడు. కనుక రాజుపైన కనికరించి ఏదయినా వరమిద్దామని వనదేవత అనుకున్నది.

మహారాజు, మహామంత్రి ఇంకా ఇంకా తిరుగుతున్నారు. ఎంతసేపటికి స్త్రీఆర్తనాదం లాంటిది వినిపించదు. తాము వేసిన పథకం సంగతి బయట పడిపోకుండా ఉండటం కోసం మహామంత్రి ఈ ఆర్తనాదం శిబిరాలవద్ద ఉన్నవారికి కూడా వినిపించేటట్లు ఏర్పాటుచేశారు. వారికి ఒక్కసారి వినిపిస్తుంది. అందరూ ఏమిటోనని కంగారుపడి తెలుసుకోవటానికి సిద్ధపడతారు. కాని ఏదిక్కునుంచి అది వచ్చిందో తెలుసుకునే అవకాశం లేకుండా, ఆనాదం మళ్లా వినిపించకుండా పోతుంది.

మహారాజుగారికి చిన్న అనుమానం వేసింది. ఎంతసేపటికి ఏమీ

వినిపించలేదు. కొంపతీసి అంతా వెల్లడి అయిపోయిందేమో! మహామంత్రి కూడా తెల్లపోయినారు. ఇప్పుడిది వెల్లడిఅయిందా. మరింత సిగ్గు చేటు. "చాలా కట్టుదిట్టం చేశాను మహాప్రభూ! బహుశా కొద్దిక్షణాలలో వినిపిస్తుంది" అని మనవి చేశాడు:

మహారాజుగారికి దగ్గరలో సన్నగా కిలకిల వినిపించింది. ఎంతో అందంగా ఉన్న ఒకస్త్రీ కనిపించింది.

"మీరనుకున్నదంతా తారుమారు అయిపోయిందిలే" అని దేవత నవ్వింది. మహారాజుగారి మొహం మహామంత్రి, మహామంత్రి మొహం మహారాజుగారు చూసుకున్నారు. ఇద్దరూ కలిసివన దేవత మొహం చూశారు. వాళ్లు పడుతున్న కంగారు కనిపెట్టి వన దేవత ఇలా చెప్పింది. "నేను ఈ వన దేవతను మహారాజా! నిన్ను చూసి చాలాజాలిపడ్డాను. ఈ అవస్థ లేకుండా నీకు వేట బాగా చేతనయ్యేటట్లు వరము కావాలంటే ఇస్తాను."

మహారాజుగారికి ఆశ్చర్యం కలిగింది. ఆశ్చర్యంమించి సంతోషం కలిగింది. ఆశ్చర్యం, సంతోషం మించి తొట్రుపాటు కలిగింది. మహామంత్రి కూడ దాదాపు అదేస్థితిలో ఉన్నాడు. మహారాజుగారికి ఆ వరం కోరుకుందామని తొందర కలిగింది. అయితే ఇంతలో మహారాజుకు ఇంకో ఆలోచన కలిగింది. వేటాడటం చేతనయ్యేటట్లు వరం సంపాదించవచ్చు. అంతమాత్రాన తనకువచ్చిన గొప్పతనం ఏమిటి? అందరూ వేటాడుతారు. తానూ వేటాడుతాడు. అలా కాదు. అందరూ నిర్ఘాంతపడిపోయేలాగా తాను వేటాడగలగాలి. అంటే ఎలా? తాను ఇంద్రజాల, మహేంద్రజాల, విద్యలు పొందిన వానివలె ఏమితలుచుకుంటే అది జరగాలి. చూస్తూఉండగా ఒకసింహం రావాలి. ఎవ్వరూ దాన్ని వేటాడలేకపోతారు. ఎంత గురిఉన్నవాడు బాణంవేసినా దానికి తగలదు. తాను వెళ్లి హుమ్మనిగర్జిస్తే, అది లొంగిపోతుంది ఈవిధంగా తనశక్తి చాటాలి. ఇటువంటి ఆలోచనలు మహారాజు బుర్రలో గిర్రున తిరిగినాయి.

"ఏమిటి ఇంతసేపు ఆలోచిస్తున్నారు మహారాజా! నామాట అబద్ధమనా? నేను ఏమి చేయదలుచుకుంటె అది చేయగలను. నీవేమి కావాలన్నా సమకూర్చగలను. నాకు అటువంటి శక్తి ఉన్నది." అని వనదేవత హెచ్చరించింది.

మహారాజు ఆలోచనలలోనుంచి బయటపడి తొట్రుపాటుతో వన దేవతను ఇలా ప్రశ్నించాడు

"నేనుకోరిన దేమయినా అనుగ్రహించగలవా?"

మహారాజు తన్నింకా శంకిస్తున్నాడని వనదేవత అనుకున్నది. అందుచేత నిర్లక్ష్యంగా "ఓ' అయితే ఒక్క కోరికమాత్రమే నేను తీరుస్తాను. మాట అన్నతరువాత తిరగను. కోరుకో, నీ కోరిక నెరవేరుతుంది." అని సమాధానం చెప్పింది.

మహారాజు ఉప్పొంగి పోయినాడు. "చాలు. నాకు ఒక్క కోరిక చాలు. ఆ కోరిక ఏమంటే—నేను కోరుకున్న ప్రతికోరిక తీరాలని."

ఇంతవరకు ప్రూన్పడి చూస్తున్న మహామంత్రి ఇది వినేసరికి ఎగిరి గంతువేశాడు. ఓహోహో! మహారాజుగారు ఎంతటి యుక్తిపరులు? అని అనుకున్నాడు. మహారాజుగారివంక దృష్టిపరపాడు. మహారాజుగారుకూడా తన తెలివికి తానే అబ్బురపడి, ఆనందిస్తున్నారు. వన దేవతమాత్రం చిన్నపోయింది. "మహారాజా! నీవు నన్ను మోసం చేస్తున్నావు. నేను ఆడితప్పను కనుక నీ కోర్కె నెరవేర్చాను. కాని నీ యుక్తికి నీ వంత సంతోషించబోకు. ఎప్పుడో ఒకనాడు నీవు ఇందుకు పశ్చాత్తాపం పొందుతావు." అని చెప్పి వనదేవత అదృశ్యమైంది.

మహారాజు, మహామంత్రి శిబిరంచేరుకున్నారు. సాయంత్రం అయింది. వేటకు పోయినవారందరూ తిరిగివచ్చారు. ఒక్కరి ముఖాన నెత్తురుచుక్క లేదు. అందులో ఏ ఒకరికి ఒక్క చిన్న జంతువుకూడా దొరకలేదు. కనిపించినట్టే కనిపించి మాయమైపోయినాయి. వారు అందరూ విన్నదనంతో ఈమాట విన్నవించేసరికి మహారాజుగారు ముసిముసినవ్వులు నవ్వుతూ మహామంత్రి ముఖం చూశారు. మహామంత్రి తృప్తిగా కనుబొమ ఎగరవేశాడు

మరునాడు వేట ప్రారంభమైంది. ఇక చెప్పవలసిందేమిటి? మహారాజగారు మహాఘోరంగా వేటాడేశారు. అంతా సక్రమంగా జరిగింది. అతివైభవంతో మహారాజుగారు తిరిగి రాజధాని చేరుకున్నారు.

ఏదయినా సంపాదించటం ఒక ఎత్తు సంపాదించినదానిని సక్రమంగా వినియోగించుకోవటం ఒక

# ★ మహారాజరహస్యం ★

పేత్తు. మహారాజుగారు తమకు లభించినవరాన్ని చక్కగా ఉపయోగించుకొంటే ప్రజలందరిని సుఖపెట్టవచ్చు. తాను సుఖపడవచ్చు. ఇంతటివాడు పుట్టలేదు మరి పుట్టడనిగొప్పకీర్తిసంపాదించవచ్చు. కాని మహారాజుగారు అలా ప్రవర్తించలేదు. నడమంత్రపు సిరివచ్చినట్లు నడుచుకొన్నాడు. కష్టాలలో ఉన్నవారిని ఆదరించి గట్టెక్కించటంపోయి, తన శక్తిచేత మరింత కష్టాల పాలుచేసి వినోదించటం ప్రారంభించారు. ఈవిధంగా మహారాజుగారి వినోదంకొరకు ఎందరో ఎన్నెన్నోకష్టాలపాలు కావలసి రావటం వనదేవత గమనిస్తూనే ఉన్నది. వనదేవత మనస్సులో చాలా కష్టపడింది ఎలాగయినా రాజుకి బుద్ధివచ్చేటట్లు చేయా అని శించింది. మహామంత్రికూడా మహారాజుతోపాటే వినోదిస్తూ ఉన్నప్పటికీ లోలోన బాధపడుతూనే ఉన్నాడు. మహారాజుగారికి ఇందువలన చిట్టచివరకు ఏమి ప్రమాదం వస్తుందో అనిమాత్రమే అతని విచారం. మహారాజుగారికి లభించినవరం సంగతి ఇంకెవ్వరికీ తెలియకపోవటంచేత, ఆయన చేస్తున్న పనులు ఎవ్వరికీ తెలియలేదు.

ఇలాఉండగా ఒకనాడు మహారాజుగారు ఒక అందకత్తెను చూచారు. మహారాజుగారికి మతిభ్రమసిపోయింది: కాని ఆమె సేనాపతిని ప్రేమిస్తున్నదని, వారిరువురు త్వరలో వివాహం చేసుకోబోతున్నారని మహారాజుగారికి తెలిసింది. ఏమిచేయాలా అని ఆలోచించారు. పదివిధానాలు ఆలోచించారు. కాని ఏ ఒక్కటీ ఆయనకు తృప్తికలిగించలేదు.

> బుక్కింగు మాస్టరు:- నీ వూరికి రెండుంపావలా అవుతుంది
>
> పల్లెటూరి ప్రయాణీకుడు:- తాంపాయి బేడ కిస్తారా?
>
> బు: మా:- ఇదేం కూరగాయల బేరమనుకున్నావా?
>
> ప: ప్ర:- కూరగాయలైతే పావలాకే అడిగేవాణ్ణి.
>
> —కె. రామమోహనరావు, కాకినాడ

చివరకు ఒకనాడు మహారాజుగారు తమకుగల వరప్రభావంచేత సేనాపతిగా మారారు. ఆ అందగత్తె వద్దకు వెళ్ళారు. వరప్రభావాన్ని మహారాజు ఇంకొకవిధంగా ఉపయోగించి ఉండవలసింది. కాని ఆయన ఇంకొకవిధంగా చేయలేదు.


**29** Persons are awarded prizes in our competition No 31, 1st prize (1) Abdul Kareem Hyderabad Dn (2) K S Narayanan, Bellary, (3) M R Singade, Bombay, (4) V K Rao Orissa & 3 others, 3rd prize 17 & 4th prize 5 persons. Full particulars are sent against 0-4-0 stamps,

**గెలవండి 25,000 గెలవండి**

రిజిష్టర్డు నెం 628 — పోటీ నెం 33

సీలు వేసియున్న మా అఫిషియల్ కీ సొల్యూషన్ మెసర్సు ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు వారివద్ద డిపాజిట్టు చేయబడియున్నది వారి అధికారముతో అది ప్రకటించబడును ప్రథమ బహుమతి ఆల్ కరెక్టు రు 12,500 రెండవబహుమతి, మొదటి రెండు లైనులు కరెక్టు రు 6,500 మూడవ బహుమతి, మొదటి ఒక లైన్ కరెక్టు రు 3,500 నాలుగవ బహుమతి మొదటి రెండు నెంబరు కరెక్టు రు 2,500 మా కీ సొల్యూషన్ ప్రకారం నిలువుగా, అడ్డంగా యెటైనా వుండవచ్చును

RAISING COMPETITIONS
KEY B NO 31 121 TO 135=510

| | | | |
|---|---|---|---|
| 122 | 129 | 125 | 134 |
| 135 | 124 | 128 | 123 |
| 132 | 127 | 131 | 120 |
| 121 | 130 | 126 | 133 |

We hereby certify that the above is the solution ... deposited with us by Raising Competitions No 31 on 16/12/54 in a sealed cover which was opened in our presence today and that a copy of the above solution has been lodged with the Bank.

For The Premier Bank of India Ltd.
V Kamasalu (?)

442

**ఆఖరు తేది 12-2-55 ఫలితములు 27-2-55**

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

ప్రవేశ రుసుము ఒక ఎంట్రీకి రు. 1/-; 6 ఎంట్రీలకు రు 5/-, 14 ఎంట్రీలకు రు 10/-

సొల్యూ చేయవలసిన విధానము .—ఈ చదరములో 108 నుండి 118 వరకు గల అంకెలు నిలువునా అయిమూలలా అడ్డముగా ఎటు కూడినా 442 వచ్చేట్లు వేయాలి ఒక అంకె ఒకమారే వాడాలి రూల్సు :-సాదా కాగితము మీద ఎన్ని ఎంట్రీలైనా నిర్ణయించిన సొమ్ముతో పంపిన అంగీకరింపబడును ప్రతి ఎంట్రీకింద, పోటీ పంపువారు తన పేరు అడ్రసు స్పష్టంగా పెద్ద అక్షరాలతోను, అంకెలతోను ఇంగ్లీషులో వ్రాయాలి. సొమ్ము క్రాస్ చేసిన ఇండియన పోసల్ ఆర్డర్లుగాగాని, మనియార్డర్లుగాగాని పంపవచ్చును మనియార్డరులైనచో మనియార్డరు రశీదులు పాటు యెంట్రీల వెంట పంపవలెను ప్రతి మనియార్డరు ఫారములోని కూపనులో సొమ్ము పంపువారు తన పేరు, అడ్రసు ఇంగ్లీషులో వ్రాయవలెను 'వసూలునుబట్టి బహుమతుల సొమ్ము మారుచుండును " ఈ పోటీలో మేనేజరు తీర్మానము ఆఖరు చటబద్ధమైనది 0 4-0 స్టాంపులు పంపినచో పోసులో ఫలితముల లిస్టు పంపబడును మా ప్రత్యేకరూల్సు, షరతులు బాగా తెలిసినవారే పోటీలో పాల్గొనవలెను.

THE RAISING COMPETITIONS No. 33, 28 (3), Thandavaraya Gramani St., MADRAS-21.

ఎందుకేతనంటే ఈవిధంగానే జరగాలని వనదేవత నిశ్చయించుకొన్నది ఎలాగైనా మహారాజుగారికి కోరిన కోరిక నెరవేరే శక్తిని పోగొట్టాలని వనదేవత సంకల్పం.

ఇంతలో సేనాపతి అక్కడికి వచ్చాడు. మహారాజుగారు తత్తరపడ్డారు. తాను మహారాజన్న రహస్యం బయటపడకుండా ఉండటానికని ఆయనవస్తున్న సేనాపతిని మహారాజుగా మార్చారు. ఇదంతా కనిపెట్టుతున్న వనదేవత చాలా సంతోషపడింది.

అసలు సేనాపతి వచ్చి నకలు సేనాపతిని చూచి ఆశ్చర్యపోయినాడు. "ఎవరు నీవు?" అని ప్రశ్నించాడు. మహారాజుగారు కొట్టుకుంటున్న గుండెలను చేతితో అదుముకుంటూ "తెలియటం లేదూ? నేను సేనాపతిని" అన్నాడు.

సేనాపతిప్రియురాలు నకలు మహారాజును చూచి భయభక్తులతో నమస్కారం చేసింది. నకలు మహారాజు మరింత ఆశ్చర్యపడి "దేనికి నన్నీవేళ ఇంత కొత్తగా చూస్తున్నావు?" అని ప్రశ్నించాడు. ప్రియురాలు మరింత భయపడి "మహారాజుగారు వింతగా మాట్లాడుతున్నారు" అన్నది. నకలు మహారాజు తనవంక ఒకసారి చూసుకొని నిర్ఘాంతపోయినాడు. గబగబ వెళ్ళి అద్దంలో చూసుకొని కంగారుపడిపోయినాడు ఇదంతా నకలు సేనాపతి చిరునవ్వుతో గమనిస్తూ ఉన్నాడు సేనాపతి ప్రియురాలికి అంతా అగమ్యగోచరంగా ఉన్నది నకలు సేనాపతి నకలు మహారాజును సమీపించాడు "ఏలినవారు ఎందుచేతో అదోకమాదిరిగా ఉన్నారు. తమకు సెలవైతే తమ ప్రాసాదానికి వెళదాం. మహామంత్రిగారు ఎదురుచూస్తుంటారు" అని మనవిచేశాడు.

రాజప్రాసాదానికి ఇద్దరూ చేరుకున్నారు. మహామంత్రిగారికి కూడా కొంతసేపు వినోదం కలిగించినపిదప ఈ నాటకాన్ని ఆపుచేయవచ్చునని అసలు మహారాజుగారు అనుకున్నారు.

మహామంత్రిగారిని చూడగానే నకలు మహారాజుగారు వంగి నమస్కారంచేశారు. మహామంత్రిగారు తొట్రుపడి, "అపచారం, అపచారం ఏలినవారు నాకు నమస్కారం చేస్తున్నారేమిటి?" అన్నారు సేనాపతిగా ఉన్న అసలు మహారాజుగారు, తమస్థితి గుర్తుకు తెచ్చుకొని మహామంత్రిగారికి వినమ్రుడై నమస్కరించారు నమస్కరిస్తూ ఉండగా ఆయనకు కిలకిల నవ్వు వినిపించింది: ఆ స్వరం వినేసరికి అసలు మహారాజుగారికి ఒకనిమిషం ఎందుకో దడపుట్టింది

కొంతసేపు ఇలా గడిచింది ఒకరికి తెలియని భాష మరొకరు మాట్లాడారు. ఒకరికి తెలియని చేష్టలు ఇంకొకరు చేశారు. అసలు మహారాజుగారు ఇక నవ్వు ఆపుకోలేకపోయినారు. పకపక నవ్వారు. చకచక నవ్వారు. విరగబడి నవ్వారు. పొట్ట చేతితో పట్టుకొని నవ్వారు. కింద కూలబడి నవ్వారు. చివరికి గింజుకుంటూ నవ్వారు. ఇంతగొప్ప వినోదం ఆయనకు ఎప్పుడూ కలగలేదు. ఇక నవ్వలేక ఎలాగో కష్టపడి ఆపుకొని "అమ్మయ్య." అన్నారు. మహామంత్రిగారు నిర్ఘాంతపోయినారు. నవ్వు ఆపుకున్న నకలు సేనాపతి లేచి, ఠీవిగా నిలబడి "నేనే మహారాజు"ను అన్నారు. మహామంత్రిగారికి మతిపోయినట్లైంది. అంతవరకు, గంభీరంగా "మహారాజుగారిలాగా కనిపిస్తున్న ఆయన "నేను మహారాజును కానో దేవుడో" అని మొత్తుకొన్నారు,


కేశాలు పొడవుగా పెరిగినచోలు
రకరకాలుగా అలంకరించుకోడం చాలా సులభ

కేశవర్ధని ని

ఉపయోగించి కేశాలు
వృద్ధిచేసుకోండి!






తలలో చుండు ఎందుకుచేరాలి? కురుపులు, దురద ఎందుకు పుట్టాలి? వెంట్రుకలు అకాలంలో ఎందుకు నెరియాలి? దాగివున్న కుంతల శోభ ఎందుకు వెల్లడి కాకూడదు?

కేశవర్ధనితో దాగియున్న కేశసౌందర్యం వెల్లడి కానివ్వండి

కేశ శుభతకు, సువాసనకు షాంపూ వాడండి

కేశవర్ధని అ 14 షాంపూ అ 14 పోస్టేజీ అదనం అన్నిచోట్లా లభించును

కేశవర్ధని ప్రొడక్ట్స్, కోయంబత్తూరు. NO 5

నేషనల్ సేల్స్ & సర్వీసెస్ (సదరన్) లిమిటెడ్ బకింగ్‌హాంపేట, బెజవాడ

# ★ మహారాజరహస్యం ★

ఇప్పుడు సేనాపతిలాగా కనిపిస్తున్న ఈయన "నేను మహారాజు" నంటాడు "నాకేమి తోచటంలేద" న్నాడు మహామంత్రి అసలు మహారాజుగారు "మంత్రీ! గుర్తులేదూ మహారాజ రహస్యం'" అన్నారు మహామంత్రిగారికి చటుక్కున జరిగినదంతా తెలిసింది ఇప్పుడు నవ్వే వంతు మహామంత్రిగారిదయింది అసలు సేనాపతి బిక్కముఖం వేసి చూస్తున్నాడు

మహారాజుగారికి ఈ వినోదం ఇక చాలనిపించింది. తిరిగి తాను మామూలుగా మహారాజుగా, నకలు మహారాజు సేనాపతిగా మారిపోవాలని కోరుకున్నారు సంతృప్తిగా అసలు సేనాపతి వంక చూశారు అతడు మారలేదు తానూ మారలేదు ఎందుకు మారలేదు? మళ్ళీకోరకున్నాడు- మళ్ళీ కోరుకున్నాడు కాని ఏమీ మారలేదు

ఇప్పుడు మళ్ళీ చెవివద్ద కిలకిల నవ్వువినవచ్చింది "ఓయి పిచ్చివాడా!" అనికూడా వినవచ్చింది అసలు మహారాజుగారు ఉలిక్కిపడ్డారు "ఎవరు నీవు?" అని అడిగారు "నేను మహారాజుగారి కోరిక నెరవేర్చిన వనదేవతను ఇంతకుముందే నీవు సేనాపతినని చెప్పుకున్నావుకదా! నేను సేనాపతికి కాదుగదా వరమిచ్చింది. కనుక నీకోరిక ఇప్పుడు ఎంత గట్టిగా కోరుకున్నా నెరవేరదు "

మహారాజుగారు అదిరిపోయినాడు ఏడుపుముఖం పెట్టారు ఈ మాటలు మహామంత్రిగారికి కూడా వినిపించినాయి కొంపమునిగిందను కున్నారు

ఇద్దరూ ఒక్కసారే "సేనాపతీ!" అనిపిలిచారు అసలు సేనాపతి ఇద్దరి వంకాచూశాడు మహామంత్రిగారు గాభరాపడుతున్న మహారాజుగారిని ఊరడించి ఇలా చెప్పారు "నీవు సేనాపతివేనని తెలుసుకున్నాను జరిగిన విషయమంతా నేను తరువాత చెప్తాను ముందు నీవు మామూలుగా సేనాపతివి కావాలని కోరుకో!"

సేనాపతి నివ్వెరపోయినాడు "కోరుకోవటం ఏమిటి? నేను సేనాపతినేకదా!" అన్నాడు మహామంత్రి మళ్ళీ చెప్పాడు "ఇప్పుడు నీవు మహారాజు వేషంలో ఉన్నావు కదా, తిరిగి ఎప్పటివలె సేనాపతిగా మారిపోవాలని కోరుకో!"

"మహారాజు వేషం రావాలని



కొంగజపం...

ఫోటో : డి. ఎస్. [illegible]—మద్రాసు.

మా నాటకక - పెసీలో వేషం వెయ్యాలని మీకు అభిలాష ఉండటం ముదావహం. కాని మీకు ఏమాత్రం అనుభవం వుంది

"ఒకపాత్రను ఎలా నటించకూడదో అన్న సంగతిముఖ్యంగా చాలా బాగా తెలుసండీ ఇన్నాళ్లుగా మీరాడిన నాటకాలను చూస్తూనే ఆమాత్రం అనుభవం గడించాను."

—జి. వి. జి. కృష్ణ.

నేను కోరుకోలేదే! మరి ఎందుకు వచ్చింది?"

మహామంత్రికి ఓర్పు పోయింది "నీవు ఇప్పుడు ఏమి కావాలని కోరుకుంటే అదెల్లా అవుతుంది ముందు నేను చెప్పినట్టు కోరుకో," అన్నారు


సేనాపతి చెవివద్ద ఇలా వినిపించింది "ఎక్కడయినా ప్రపంచంలో ప్రతికోరిక నెరవేరుతుందా? చెప్పు" సేనాపతి విస్మయంతో కాటుదిరిగి చూశాడు ఎవరూ లేరు "మహామంత్రీ! నేనుకోరుకొన్న ప్రతి కోరికా నెరవేరుతుందా? అలా ఎప్పటికీ జరగదు. నన్నెందుకు ఇలా పరీక్ష చేస్తున్నారు?"

ఇంతవరకూ అదృశ్యంగా ఉన్న వనదేవత ఇప్పుడు అందరికీ ప్రత్యక్షమైంది "తాను కోరిన ప్రతికోరిక నెరవేరదని మహారాజు తెలుసుకున్నాడు ప్రతికోరికా నెరవేటం జరగదని అంగీకరించాడు " అన్నది వనదేవత

మహామంత్రి తొట్రుపాటుతో ప్రశ్నించాడు "మహారాజు అంగీకరించారా? ఎప్పుడు?" వనదేవత సమాధానం చెప్పింది "ఇప్పుడే. మునుపటి మహారాజు తాను కోరుకున్న ప్రకారం సేనాపతి అయినాడు ఆనాడు నన్ను వంచించగలిగానని గర్వపడ్డాడు అందుకు తగినశాస్తి జరిగింది ఆయనకోరిక ప్రకారమే సేనాపతి మహారాజయినాడు ఇక అతడే మహారాజు"

వనదేవత మహారాజయిన సేనాపతివంక తిరిగి "నీవు నీప్రియురాలితో ఈ సింహాసనమెక్కి ఈ రాజ్యంఏలుకో ఇతడు నీకు సేనాపతిగా ఉండి సేవిస్తాడు " అని ఆదేశించింది వనదేవత తన ప్రభావంవలన కొత్తమహారాజుకు జరిగినదంతా తెలిసేటట్లు చేసింది

క్రొత్తమహారాజుగారు ప్రజానురంజకంగా పరిపాలించారు మహారాజ రహస్యాలేవీ ఆయన ఉంచలేదు ★



...ఇందుకేనా?

ఫోటో : జి. రామమూర్తి—మద్రాసు.